# రచయితంటే....

## — నిట్టల వెంకట సూర్యనారాయణ.

> "రాజారావుకు తన మిత్రుడు చాలా కాలానికొచ్చి కల్సుకున్నందుకు ఒకప్రక్క సంతోషంగావున్నా మరోప్రక్క తన ఆలోచనలకు అంతరాయం కల్గించినందుకు బాధగానూవుంది అయినా చేసేదిలేక ఒకప్రక్క మిత్రుడితో మాటాడుతూనే మరోప్రక్క కథ ప్లాట్ కోసం ఆలోచిస్తూ నేవున్నాడు"

ఆలోచనలు!...... మెదడులో ఎన్నో ఆలోచనలు!... ఎడ తెగని ఆలోచనలు... కందిరీగల్లా ముసురుతున్నాయి పురుగుల్లా దొలిచేస్తున్నాయి...

మంచం మీద వెల్లకిలా పడుకుని, చేత్తో గట్టిగా నొసలు రాసుకుంటూ, సీలింగ్ ఫాన్ కేసి చూస్తూ, ఆలోచిస్తున్నాడు రాజారావు.

సీలింగ్ ఫాన్ గిర్రుమని తిరుగుతోంది. ఫాన్ రెక్కల్లాగే అతని మస్తిష్కంలో కూడా ఎన్నో ఆలోచనలు గిర్రుమని సుడులు తిరుగుతున్నాయి!

ఆలోచనలు! ఆలోచనలు!!... సాగర కెరటాల్లా ఎగసి పడుతున్నాయి! ఒక కొలిక్కి చేరడంలేదు!

అసహనంగా పక్కకు ఒత్తిగిలాడు రాజారావు. సీలింగ్ ఫాన్ చల్లని గాలి అందిస్తున్నా ముచ్చెమటలు పోస్తున్నాయతనికి. నాలుక పిడచగట్టిపోతుంటే మంచం మీంచి లేచి, కూజాలో నీళ్ళు గ్లాసులో వొంపుకొని గడగడా త్రాగేశాడు. వచ్చి, వాలు కుర్చీలో మేను వాల్చాడు.

మళ్ళీ చుట్టుముట్టాయి ఆలోచనలతన్ని!

రాజారావు అంతగా ఆలోచించడానికి కారణం; ఒక ప్రముఖ వారపత్రిక సీరియల్ నవలల పోటీ పెట్టింది! ఆ పోటీలో నిలిచిన వరుస మూడు నవలలకు బహుమతులివ్వ నిర్ణయించడమే!

మొదటి బహుమతి అయిదువేల రూపాయలు కొట్టేద్దామన్న తీవ్ర కోరికే ఆ ఎడతెగని ఆలోచనలకు కారణం!

రాజారావు అప్పటికే ఎంతో పేరుప్రఖ్యాతులు గడించాడు— కొన్ని, పదుల నవలలు రాసి, నాలైదు సార్లు బహుమతులు కూడా గెల్చుకున్నాడు!

రాజారావు సాధారణంగా కథలు, నవలలు రాయడానికి అంతగా ఆలోచించడు! కానీ పోటీలో పాల్గొన దలచినపుడే తీవ్రంగా ఆలోచిస్తాడు. పోటీకు ఎటువంటి రచనలు పంపితే బహుమతి అర్హత పొందుతాయో గ్రహించాడు— స్వానుభవంవల్ల! అతనికి 'ప్రసిద్ధ రచయిత' అని పాఠకలోకం సర్టిఫికెట్ యిచ్చేసింది కూడా!

పలురకాల యితివృత్తాలు తీసుకుని రచనలు చేసాడు అతను ఇప్పుడు కొత్త సబ్జెక్టు కోసం వైవిధ్యం వున్న సబ్జెక్టు కోసం— తెగ ఆలోచిస్తున్నాడు

పోటీ రచనలు పంపడానికి ఇక నెల రోజులు మాత్రమే వ్యవధి వుంది. 'లీవ్' పెట్టి ఎలాగైనా రాసి, పూర్తిచేసి పంపాలని అతని దృఢ నిశ్చయం!

కాని అతని ఆలోచనలు తెగడంలేదు! మెదడు వేడెక్కిపోయి చిట్లిపోయేలా వుంది. అయినా ఆలోచిస్తునే వున్నాడు. అతని ధ్యేయం ఒక్కటే— మొదటి బహుమతి అయిదువేల రూపాయలు చేజిక్కించుకోవటం!

అంతలో ఎవరో తలుపుమీద దబదబా బాదుతుంటే అతని ఆలోచనా స్రవంతికి అడ్డు పడినట్లైంది.

చిరాగ్గా లేచి తలుపు తీసాడు ఎదురుగా గుమ్మంలో సాక్షాత్కరించిన వ్యక్తిని చూసి ఆశ్చర్యపోయాడు రాజారావు—

"అరె! కృష్ణా!.... వాటే సర్‌ప్రైజ్ యిటీజ్!.... ఎన్నాళ్ళకెన్నాళ్ళకి..." అంటూ ఆలింగనం చేసుకున్నాడు ఆగంతకుణ్ణి సంతోషంతో తలమునకలవుతూ.

వాళ్ళిద్దరూ బాల్యమిత్రులు: ఆప్త మిత్రులు కూడా! చాలా కాలం తర్వాత కలుసుకున్నందున యిద్దరూ పాతవిషయాల్ని సంఘటనల్ని నెమరు వేసుకున్నారు.

రాజారావుకు తన మిత్రుడు చాలా కాలానికొచ్చి కలుసుకున్నందుకు ఒకప్రక్క సంతోషంగా వున్నా; మరోప్రక్క తన ఆలోచనలకు అంతరాయం కల్గించినందుకు బాధగానూ వుంది.

అయినా చేసేది లేక ఒకప్రక్క మిత్రుడితో మాట్లాడుతూనే మరోప్రక్క కథ ప్లాట్ కోసం ఆలోచిస్తూనే వున్నాడు. అష్టావధానం చేస్తున్నట్టుగా వుంది రాజారావు పరిస్థితి.

రాత్రి హోటల్లో భోజనాలయ్యాక సెకండ్

షో సిన్మా కెళ్దామని పట్టుపట్టాడు కృష్ణారావు. చెప్పేఁ లేక, మాట తీసెయ్యలేక మిత్రున్ని అను సరించాడు రాజారావు

రాజారావు సిన్మా చూస్తున్నాడని పేరేగాని అతని ఆలోచనలు ఇతివృత్తం కోసం వెతుకుతునే వున్నాయి

సిన్మా అయ్యాక కృష్ణారావు మరో కోరిక కోరాడు రాజారావును "ఒరే!...రాజా! ఈ రాత్రిని కులాసాగా ఎంజాయ్ చేదాంరా...దానిక్కావల్సిన ఏర్పాట్లు నీకు తెలుసు కదా!... బాటిల్స్...చక్కని చుక్క...ఆఁ..." అని నవ్వేశాడు కృష్ణారావు.

రాజారావు ఆలోచనలు కృష్ణారావు "చక్కని చుక్క" అన్న మాటల చుట్టూ పరిభ్రమిస్తున్నాయి ఇప్పుడు.

చక్కని చుక్క!..చక్కని అమ్మాయి... నిజాన్ని అమ్మే అమ్మాయి. అంటే...వేశ్య! అవును వేశ్యే! తను ఇదివరలో వేశ్యలమీద కొన్ని సంఘటనలు ఆధారం చేసుకుని కథలు రాశాడు. అందరి వేశ్యల జీవితాలు ఒక్కలా వుండవు. స్టడీ చేస్తే కొత్త విషయాలు బయటపడొచ్చు! తను ఈసారి ఇంటర్వ్యూ చేసి అసలు వాళ్ళ జీవిత రహస్యాలు తెలుసుకోవాలి. తెలుసుకొని కొత్తపంథాలో రాయాలి. కృష్ణ తనకు అమ్మాయిని అరేంజ్ చెయ్యించె సిందోడు! ఏరే.... రెండు కార్యాలు నెరవేరుతాయి.

రాజారావు ఈ నిర్ణయానికొచ్చి కృష్ణారావుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అంతే! అరేంజ్‌మెంట్స్ చకచకా జరిగిపోయాయి.

కృష్ణారావు బయటికొచ్చాక రాజారావు లోపలికెళ్ళి తలుపు గడియ వేసాడు. మంచం మీద ఒకప్రక్కన కూర్చున్న 'ఆమె' లేచి నిలబడి "రండి" అని సాదరంగా ఆహ్వానించిందతన్ని.

రాజారావు వెళ్ళి కుర్చీలో కూర్చుని, ఆమె కేసి పరిశీలనగా చూసాడు. చక్కని అంగ సౌష్టవంతో హుందాగా, అందంగా వుంది ఆమె. ఆమెను గురించిన ఆలోచనలు అతన్ని చుట్టుముట్టాయి. ఏం ప్రశ్నలు వేసి ఆమె జీవితం వెనుకవున్న కథను రాబట్టాలో ఆలోచిస్తున్నాడు రాజారావు.

"మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుగావుంది -"

ఆలోచనల్లో వున్న రాజారావు ఉలిక్కి పడాడు. "ఎవర్నీ!...నన్నే?!" ఆశ్చర్యపోతున్నట్టుగా చూసాడు ఆమె మొహంలోకి.



ఆమె సుతారంగా నవ్వి "అవును!... మిమ్మల్నే మీరుగాక ఈ గదిలో ఇంకెవరున్నారు?" అంది కవ్వింపుగా చూస్తూ.

"ఎక్కడ?...ఎప్పుడు?...ఏ ఊళ్ళో?... ఆశ్చర్యంనుంచి ఇంకా తేరుకోలేక రాజారావు,

"అదే గుర్తుకు రావటం లేదు" సాలోచనగా చూస్తూ అందామె.

"కాని, నిన్నెప్పుడూ చూశ్ళేదే నేను!....ఏ ఊరు నీది?"

"పెదాపురం"

"పెద్దాపురమా!!" నోరు వెళ్ళబెట్టాడు రాజారావు.

"అవును! మాలాటి చాలామందికి అదే పుట్టిల్లు!"

"నీ పేరేమిటి?"

"నాకొక పేరేమిటి? ఎవరికిష్టమయినట్టు వాళ్ళు పిల్చుకుంటారు...మీరేవిధంగా పిల్చినా పలుకుతాను."

"కాని, నీకిష్టమైన పేరంటూ ఒకటుంటుంది కదా? అదే—నీ తల్లిదండ్రులు పెట్టిన పేరంటూ ఒకటుంటుందికదా! అది నా ఉద్దేశం"

"నాతల్లిదండ్రులు పెట్టిన పేరయితే మాలిని"

"చూడు! మాలినీ!...నీగురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెల్సుకుందామను కొంటున్నాను. నువ్వు మరోలా అనుకోకపోతే నేనడిగిన ప్రశ్నలకు దాచకుండా జవాబు లిస్తావా?" అడిగాడు.

ఆమె పేలవంగా నవ్వింది. "నాగురించి తెల్సుకుని మీరేంచెయ్యగలరు! జాలిపడ్తారు సానుభూతి కుర్పిస్తారు...అంతే! అంతకన్నా యింకే చెయ్యలేరు! ఆ జాలి, సానుభూతి వల్ల నా జీవితంలో మార్పేం చూపలేరుకదా!. ఎందుకొచ్చిన ప్రశ్నలుగాని — అనవసరంగా టైమ్‌వేస్ట్ చెయ్యకండి! మీరు డబ్బులు యిస్తున్నారు. నేను ప్రతిగా సుఖం యిస్తున్నాను. అంతవరకే మన సంబంధం! డోన్ట్ వేస్ట్ టైమ్!.."

"అహ అదికాదు నా ఉద్దేశ్యం...నీ జీవిత కథ తెలుసుకుని నవల రాద్దామని—"

"మీరు రచయితా!!" ఆశ్చర్యపోతూ అడిగింది, అతని మాటలు మధ్యలోనే కట్ చేస్తూ.

"అవును" గర్వంగా చూసాడు, బుజా లెగరేస్తూ ఆమె కేసి.

"పేరు తెల్సుకోవచ్చా?" చెప్పమని సూచిస్తున్నట్టుగా అంది.

ఒకక్షణం ఆలోచించి "ఓ! తెల్సుకోవచ్చు.. నా పేరు 'మురళీకృష్ణ' అని "నేనింతవరకూ ఏవోకొన్ని కథలుమాత్రమే రాసాను. ఇంతవరకూ నవల రాయలేదు! ఈసారి నవల రాద్దామని ప్రయత్నం. మొదటి ప్రయత్నం కాబట్టి, చక్కటి యితివృత్తంకోసం ఆలోచిస్తుంటే మీ జీవితాలగురించి ఆలోచనొచ్చింది. నేడు సమాజంలో హీనంగా చూడబడ్తున్నవాళ్ళలో మీరూ ఒకరు కదా! ఎంతోమంది సంసారాలు చెడగొడ్తున్నారు అన్న అపవాదు మీకుంది కదూ!..."

ఆమె మళ్ళీ అతని మాటలకి అడ్డొచ్చింది "మీకు పెళ్ళయిందా" సూటిగా అడిగింది.

"అయింది" అన్నాడు, అనాలోచనగా ఎటో చూస్తూ.

"పెళ్ళి చేసుకుని కూడా, మీ భార్యను నిర్లక్ష్యం చేసి, ఈ ఎంగిలి సుఖంకోసం యిక్కడికొచ్చారు"—

"అబ్బే లేదు!...నాకు పెళ్ళికాలేదు.. అసలు చేసుకోలేను..అనాలోచనగా అన్నాను.. అంతే!" కంగారుపడ్డాడు రాజారావు.

"ఎందుకండీ మళ్ళీ అబద్ధమాడ్తారు!... మీ భార్యను ఆమె కర్మానికొదిలేసి మీ సుఖం కోసం యిక్కడికొచ్చారు. ఆమెకూడా తన



## ఇంటి పేరు

ఇంటర్‌వ్యూ జరుగుతోంది.

ఓ అభ్యర్థి లోపలకెళ్ళాడు.

"నీ పేరేమిటి?" అడిగాడు ఆఫీసరు.

"శివరావు" చెప్పాడా అభ్యర్థి.

"'క' అనేది మీ ఇంటి పేరా?" అడిగాడా ఆఫీసర్ తెలివిగా అతని వాలకం చూసి.

—వి. ఎమ్. రావు (తెనాలి)

సుఖంకోసం వేరె మగాడ్ని వెతుక్కుంటే!.."

"స్టాపిట్ మాలిని!....స్టాపిట్!...ప్రామిస్ చేసి చెప్తున్నాను — నాకు నిజంగా మ్యారేజ్ కాలేదు! ఏదో అనాలోచితంగా అన్నాను... నన్ను నమ్ము ప్లీజ్!..."

"సరే! మీ మాటలు నమ్ముతాను. మీరు నా జీవితకథ గురించి తెల్సుకుందామని అభిలాష పడ్తున్నారు కాని, నా కథ గురించి చెప్పేముందు మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడగదల్చుకున్నాను—అడగనా మరి?"

"విత్‌ప్లెజర్!" అన్నాడు రాజారావు సరదాగా నవ్వుతూ, లోలోపల జంకుగానే వుండి ఏమడుగుతుందోనని.

"మా వేశ్యలమీద మీ అభిప్రాయం ఏమిటి?" సూటిగా అడిగింది.


"...పాపమగదా? మీరు సమాజంచే వెలి వేయబడ్డవాళ్ళు! సాటి స్త్రీలతోకూడా హీనంగా చూడబడ్తున్నవాళ్ళు! ఎంతో నికృష్ట జీవితాలు గడుపుతున్నవాళ్ళు!.... మీరంటే జాలి. సానుభూతి. బాధ కల్గుతుంది నాకు—"

"ఆగండి!.... మేమంటే మీకు జాలి, సానుభూతి...ఏవిటేవిటో అన్నారు. సరే! అవన్నీ మీకు వున్నాయనే అనుకుందాం... నా కథ మీరు వ్రాయడంవల్ల నాకు ఒరిగే ప్రయోజనం ఏవిటి?"

"ప్రయోజనమా?" ఆలోచనలోపడ్డాడు ఓ క్షణం "ప్రయోజనమంటే... మీ జీవితాల్ని మంచిదార్లో పెట్టడానికి నాకు తోచిన సంస్కరణలు సూచిస్తాను సలహాలు చెప్తాను—"

## ప్రేమ.

జె. వి. శర్మ





## పుస్తకం

"నేనుకూడా పుస్తకాన్నయితే నన్ను రాత్రింబగళ్ళు చదివేవారు కదూ" అంది నీలూ, పుస్తకాల పురుగులాతయారైన భర్తతో.

"దైరీవయితే మరీమంచిది. ప్రతి సంవత్సరం మార్చేస్తూ వుండొచ్చు...." అన్నాడు భర్త నాగేంద్ర నవ్వుతూ.

-సిరిసిల్లా రశీద్ (దోమకొండ)

ఆమె మధ్యలోనే అందుకుంది "సరే ... మీరేమీ అనుకోనంటే నాదొక ప్రశ్న! అడగనా ?"

అడగమన్నట్టుగా తల ఊపాడు రాజారావు.

"మీకు మారేజ్ కాలేదన్నారుకదా ... నన్ను ఈ ఊబిలోంచి లాగి. తీసుకెళ్ళి, మారేజ్ చేసుకోగలరా?" సీరియస్‌గా అడిగింది.

ఊహించని ఆ మాటలకు తలమీద పిడుగు పడినట్లైంది రాజారావుకు.

రాజారావునుంచి ప్రత్యుత్తరంలేదు. మూగవాడిలా చూస్తున్నాడు ఆమెకేసి.

ఆమె విరగబడి నవ్వింది. "నో !... మీరు చేసుకోలేరు! చెడిపోయిన ఆడదాన్ని చేసుకోలేరు!మీకా తెగింపులేదు! ఇవన్నీ ఇక్కడకొచ్చి చెప్పే నీటిమాటలే! మోహంతో పలికే ప్రగల్భాలే! సానుభూతి మాటలే! ఎవరికీ తెగింపు లేదు—రాదు...సరే నా జీవిత కథ చెప్తాను. మీ రదివిని నవల రాస్తారు. ఆ నవలను పోటీకి పంపుతారు. బహుమతి కూడా వస్తుంది !"

"యు ఆర్ కరెక్టు. పోటీకి పంపిదామనే మీ సబ్జెక్టు ఎన్నుకున్నాను. నాకు నమ్మకం కూడా వుంది. పోటీలో మొదటి బహుమతి తప్పకుండా గెలుస్తానని" ఎంతో కాన్ఫిడెన్స్‌గా అన్నాడు.

"ఎంతట మొదటి బహుమతి?" అడిగింది.

"అయిదువేలు" స్టైల్ చేసి చెప్పాడు 'వేలు' అన్న మాటను.

"ఆహా! అలాగునా!... అయితే మీరో ప్రామిస్ చెయ్యగలరా నాకు !"

"ఏమిటది ?" సంకోచంగా చూశాడు ఆమె కళ్ళలోకి.

"ఒకవేళ మీరు మొదటి బహుమతో. రెండోదో. మూడోదో ఏదోఒకటి బహుమతి గెల్చుకుంటే నాకు అందులో సగం యివ్వగలరా? అలా అని 'నోటు' రాసి యివ్వగలరా ?"

ఆమె మాటలకు రాజారావు నోరు పెగలక వెర్రిగా చూశాడు ఆమెకేసి.

ఆమె పకపకా నవ్వింది. సడన్‌గా ఆగి, "మీరచయితలంతా ఎక్స్‌ప్లాయిటర్స్. మాలాటివాళ్ళమీద స్టోరీలో, నోవల్సో రాసి డబ్బు చేసుకొంటారు. సుఖమయ జీవితం గడుపుతారు.

మీ సంస్కరణలు, ఆదర్శాలు అన్నీ కథలవరకే పరిమితం. వాస్తవానికొస్తే యింతేసంగతులు"

రాజారావు అవమానం భరించలేక పోయాడు. అక్కడవుంటే యింకేం మాటలు వినాల్సొస్తుందోనని వెళ్ళిపోడానికి లేచాడు.

"ఒక్క నిమిషం వెళ్ళిపోదురుగాని.... మిమ్మల్ని ఎక్కడో చూసినట్టుగా గుర్తని అన్నాను కదూ ?" ఎక్కడచూసానో యిప్పుడు చెప్పనా ?" అడిగిందామె.

రాజారావు ఖంగారుపడ్డాడు. "అబ్బేలేదు... నన్నెక్కడా నువ్వు చూసివుండవు! ఎవర్నిచూసి భ్రమపడుతున్నావో" మాటలు కూడా దొరకడంలేదు అతనికి.

ఆమె అతని ఎదుటకొచ్చి "'విధి వంచితులు' నవల రాసింది ప్రసిద్ధ రచయిత 'రాజారావే' కదూ ?" సూటిగా అతని కళ్ళలోకి చూసి అడిగింది.

రాజారావు తన ఖంగారు బయటకు కనబడ్నీక "అవును! ఆ నవలరాసింది రాజారావే! అనుమానంలేదు." తెలివిగా సమాధానం చెప్పాననుకున్నాడు రాజారావు.

"ఆ ప్రసిద్ధ రచయిత—రాజారావు-మీరేనంటాను నేను...ఏమంటారు ?" తీక్షణంగా చూసి అడిగింది ఆమె.

"నో నో !...నువ్వు పొరబడుతున్నావ్!.. నేను వర్ధమాన రచయిత మురళీకృష్ణను...." కంగారు దాచుకోలేక పోతున్నాడు అతను.

"అయితే ఈ నవల మీది ఫొటో ఒకసారి చూసి చెప్పండి- ఈ ఫొటో ఎవరిదో !" బీరువాలోంచి ఒక పుస్తకంతీసి, దాని వెనుకవైపున 'రచయిత గురించి' అన్నదాని క్రిందగావున్న ఫొటోను చూపించింది. ఆ ఫొటోచూసి అవాక్కైపోయాడు రాజారావు.

అది తన ఫొటో అని అద్దంలో చూసుకొన్నట్టుగా అగుపిస్తోంది అతనికి.

"యు ఆర్ ఏ ఫేమస్ రైటర్ ! నో డౌట్! సందేహంలేదు. కాని యీ నవలల్లో కథల్లో ఎన్నో నీతులు, ఆదర్శాలు, సంస్కరణలు— అబ్బ తెగనూరి పోస్తారు...కాని మీరు వేశ్యాలోలురు! వాళ్ళని సంస్కరిదామని నవల రాయడానికి బయిలుదేరారు. నిజానికి దేనికి? మొదటి బహుమతి చేజిక్కించుకోడానికి! అంతే! మీరు చెప్పేవన్నీ కల్లబొల్లి కబుర్లు! శ్రీరంగనీతులు !....కథలు రాయడానికి ఎన్ని గాండీలైనా చేస్తారు...కాని వాస్తవానికొస్తే... కనీసం ధన సహాయం కూడా చెయ్యడానికి మన సొమ్మని కఠిన చిత్తులు, స్వార్థపరులు..."

రాజారావుకు ఆమె అసమాటలు ఇక వినబడవు! ఎందుకంటే—అతను అక్కడ వుంటే కదా ?!

*

